విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

70810

పంచుటి 24 పంచిక 28 | విజయవాడ 4-5-74 శనివారం | 4 పేజీలు 18 పైసలు

కండ్లకు రక్షణ కలిగించి అందమును ఇనుమడింపచేయును

దర్బారు కాటుక [పిడి డబ్బ]

తయారుదారులు

లాంబీర్ కంపెనీ, బొంబాయి-4

దర్బారు కాటుక, తిలకం

తయారుచేయువారు.

ఏజెంట్లు, శ్రీ బుక్ డిపో ఎజన్సీస్, విజయవాడ-1. ఫోన్: 7718.

అధికధరలకు నిరసనగా దేశవ్యాపిత విస్తృత ప్రజా కార్యాచరణ

ఇదిలాకం

"కనీసం సమ్మె నిరోధకచర్యలలోనైనా మనం ప్రయివేట్ సెక్టరుని అధిగమించాలంటే."

భూపేష్, నిరేన్ ఘోష్‌ల నిరసన

న్యూఢిల్లీ, మే 3

ఈరోజు దేశవ్యాపితంగా వామపక్ష పార్టీలు నిర్వహిస్తున్న బంద్ దృష్ట్యా, వైశ్యాన్ని సమాయత్తం చేసేందుకు హోంమంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం పట్ల కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్, మార్క్సిస్టు నాయకులు శ్రీ నిరేన్ ఘోష్‌లు నేడు రాజ్యసభలో తీవ్ర నిరసన వ్యక్తంచేశారు.

హోం మంత్రి ఈ విషయాన్ని సభకు ముందు తెలియచేసివుండాలని శ్రీ నిరేన్ ఘోష్ అన్నాడు.

హోం మంత్రిత్వ శాఖ ఒకవైపు వైశ్యాన్ని సమాయత్తంచేస్తూ, మరోవైపు ఢిల్లీలో బంద్‌ను భగ్నంచేసేందుకు 10 వేల మంది కాంగ్రెస్ గూండాలను వదిలారని శ్రీ భూపేష్‌గుప్తా విమర్శించాడు.

ఒక మునిసిపల్ కౌన్సిలర్ నాయకత్వాన గూండాలను బంద్‌ను భగ్నంచేయడానికి వదిలారని ఆయన చెప్పాడు.

విజయవాడలో

నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత: 104.0 ఫారన్‌హైట్ డిగ్రీలు.

లోకసభలో వామపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, మే 3

అనుచిత్యం పెరిగిపోతున్న ధరవరలకు వ్యతిరేకంగా జరుగుతున్న దేశవ్యాపిత నిరసన ఉద్యమాన్ని ప్రస్తావించడానికి అవకాశం కల్పించలేదని స్పీకర్ ఢిల్లాన్ తర్వాతకు నిరసనగా, అగ్రహోవేశులైన వామపక్ష ప్రతిపక్షసభ్యులు నేడు లోకసభ నుండి వాకౌట్ చేశారు.

అంతకు ముందు 30 నిమిషాలపాటు సభలో గందరగోళం జరిగింది.

ప్రశ్నోత్తరాల అనంతరం, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (సి. పి. ఐ.) సమర్ ముఖర్జీ (మార్క్సిస్టు) ప్రొఫెసర్ సమర్‌గుహ (యస్. పి.) తదితరులు అధిక ధరల వ్యతిరేక ఉద్యమంపై తాము మాట్లాడతామని పట్టుబట్టారు.

ఢిల్లాన్ అందుకు తిరస్కరించాడు. ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ తన విజ్ఞప్తిని తిరిగి స్పష్టం చేశారు. ఫలితంగా కొంతమంది కాంగ్రెస్‌సభ్యులు పెద్దగా కేకలువేశారు. తరువాత వాగ్యుద్ధం చెలరేగి యేమీ వినవచ్చలేదు.

ప్రజాసమస్యలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని కమ్యూనిస్టు సభ్యులు యస్. యం. బెనర్జీ అన్నాడు.

వాజ్‌పాయ్, ఫీలూమోదీలు ఢిల్లీలో 144 సెక్షన్ విధించడాన్ని విమర్శించారు. నిరసన తెలియచేసే హక్కు ప్రజలకుందని అన్నారు.

భిలాయ్ బ్లాస్ట్ ఫర్నేస్‌లకు అంతరాయం

రాయ్‌పూర్, మే 3

భిలాయ్ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన అరు బ్లాస్ట్ ఫర్నేస్‌లలో మూడు మండి నాలుగు వరకు మాత్రమే ఉత్పత్తి కొనసాగిస్తాయి.

రైల్వే సమ్మె ఫలితంగా బొగ్గుకు అంతరాయం కలుగవచ్చునని జనరల్ మేనేజర్ శ్రీ పి. ఆర్. అహూజా నేడు చెప్పాడు.

ఈ కర్మాగారానికి అరు రోజులకు మాత్రమే సరిపోయే బొగ్గు నిల్వ వున్నదని శ్రీ అహూజా చెప్పాడు.

వామపక్షాల పిలుపుపై పలుప్రాంతాల్లో బంద్‌లు, హర్తాళ్ళు, సమ్మెలు, ప్రదర్శనలు

న్యూఢిల్లీ, మే 3

అధిక ధరలకు నిరసనగా, వామపక్షాల పిలుపుపై నేడు దేశవ్యాపితంగా వివిధ రూపాల్లో ప్రజా కార్యాచరణ వ్యక్తమైంది. కొన్ని రాష్ట్రాల్లో బంద్‌లు, మరికొన్ని చోట్ల హర్తాళ్ళు, సమ్మెలు, నిరశన దీక్షలు, ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.

ఢిల్లీలో అనేక పరిశ్రమలు, బ్యాంకులు, ఎల్. ఐ. సి., వాణిజ్య సంస్థలు, హోటల్సు, రెస్టారెంట్లు, సినిమాహాళ్ళు మూతపడినాయి.

రాజధానిలోని కళాశాలల్లో, యూనివర్శిటీల్లో పనిచేసే ఉపాధ్యాయేతర సిబ్బంది పనులకు హాజరు గాలేదు.

అయితే మున్సిపల్, ప్రయివేటు బస్‌లు ఉదయం అనేక ప్రాంతాల్లో తిరిగాయి.

పాలు, విద్యుత్, టెలిఫోన్ సేవలను ఐఎన్ నుండి మినహాయించినట్లు ఐఎన్ నిర్వాహక కమిటీ తెలిపి చేసింది.

ఈ శాఖల్లో పనిచేసే సిబ్బంది సమ్మెలో పాల్గొంటారనే భయంతో మంచినీటిని నిల్వచేసుకోవాల్సిందిగా ఢిల్లీ పౌరులకు మున్సిపల్ అధికారులు అంతకుముందు విజ్ఞప్తి చేశారు.

సమ్మెను ఎదుర్కొనాల్సిందిగా ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కాంగ్రెస్ కార్యకర్తలను కోరింది.

నిన్న సాయంత్రం నుండి మంచినీటి సరఫరా కేంద్రాలను పైన్యం కాపలా కాస్తూంది.

సర్వేవా ప్రకటన

బ్యాంకు సిబ్బంది మొత్తంగా ఇండియాలో పాల్గొన్నారని అఖిలభారత బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎల్. సర్వేనా ఒక ప్రకటనలో తెలిపాడు.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లోను, ఢిల్లీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఉద్యోగుల హాజరు సంఖ్య చాలా తక్కువగా వుంది.

ఢిల్లీ రవాణాసంస్థ బస్‌లపై జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం విద్యార్థులు రాళ్ళు రువ్వారని రవాణా సంస్థ జనరల్ మేనేజర్ తెలిపాడు.

అయితే జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ వి. వి. కపూర్ ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపాడు.

ముఖ్యమైన కూడలి ప్రదేశాల్లో పోలీసులు గస్తీ తిరుగుతున్నాడు.

అస్సాంలో

వామపక్షపార్టీల హర్తాళ్ పిలుపు సమన్వయించి నేడు ఐదు రేడియో స్టేషన్లు ప్రసారాలను నిలిపివేశారు. ఒక స్టేషనుకు బదులు మరొక స్టేషనుకు ఏకకాలంలో ప్రసారాలు చేయడంతో అన్ని రైళ్ళను రద్దుచేశారు.

ఇండియన్ ఎయిర్‌లైన్సు విమానాలు మామూలుగానే తిరిగినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెల్పారు.

ఆసుపత్రులు, మంచినీటి సరఫరా, అగ్నిమాపక కేంద్రాలు పనిచేశాయి. యూనివర్శిటీ పరీక్షలు నిర్వహించబడ్డాయి.

మద్రాసులో

కమ్యూనిస్టుపార్టీ, అన్నా డి. యం. కె. పార్టీలతో 9 ప్రతిపక్షాలు రాష్ట్రంలో వివిధ సమస్యలపై నేడు నిరాహారదీక్షలు జరిపాడు.

మదురైలో కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ, తమిళనాడు ముస్లింలీగ్, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, రాజాజీ

(మిగతా 2 వ పేజీలో)

ఫ్రాంక్ మొరే మృతి

లండన్, మే 3

ప్రఖ్యాత జర్నలిస్టు ఫ్రాంక్ మొరే గత రాత్రి లండన్‌లో మరణించాడు.

అయన వయస్సు 68.

అయన అనేకసంవత్సరాలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ చీఫ్ ఎడిటర్‌గా పనిచేశాడు.

రాష్ట్రంలో హర్తాళ్

విజయవాడ, విశాఖ, గుంటూరు, ఖమ్మం వగైరా పట్టణాల్లో

విజయవాడ, మే 3

అధిక ధరలకు నిరసనగా నేడు పట్టణంలో సంపూర్ణ హర్తాళ్ జరిగింది.

అన్ని దుకాణాలు, హోటల్సు, వాణిజ్య సంస్థలు మూతపడినాయి

సిటీ బస్సులు, సైకిల్ రిక్షాలు, ఆటో రిక్షాలు నిలిచిపోయాయి.

సినిమాహాళ్ళలో మ్యాట్నీలు రద్దుచేశారు.

విద్యాసంస్థలు ఈ రోజు జరగాల్సిన వార్షిక పరీక్షలను వాయిదావేశాయి.

పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి. వర్క్‌షాపుసిబ్బంది నేడు పనులకు హాజరుకాలేదు.

పట్టణంలో 144 సెక్షన్ విధించబడింది. అన్ని కూడలి ప్రదేశాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

గుంటూరులో కార్యకర్తల నిర్బంధం

గుంటూరు, మే 3

దేశవ్యాపిత నిరసన కార్యాచరణలో భాగంగా గుంటూరులో నేడు పూర్తిగా హర్తాళ్ జరిగింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, బొగాకు కంపెనీలు, పిటీబస్సులు నడుపబడలేదు. మ్యాటినీ సినిమాలు ప్రదర్శింపబడలేదు.

ఉదయం షాపులను మూసివేయాలని, సిటీ బస్సులను నిలిపివేయాలని ఎస్. యస్. యస్. యస్. ఐ: రిక్షా కార్మికసంఘాల కార్యకర్తలు ప్రశాంతంగా కోడుతూ వీధుల్లో తిరుగుతుంటే పోలీసులు అకారణంగా వారిపై తలపడి లాఠీలతో దౌర్జన్యానికి దిగారు. సుమారు 40 మందిని నిర్బంధించారు. స్టేషన్‌కు తీసుకువెళ్ళిన తర్వాత కూడా వీరిపై లాఠీఛార్జి చేశారు. ఇందుకు నిరసనగా వెంటనే రిక్షా కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ పిద్దలు నాయకత్వాన ప్రదర్శన జరిగింది.

ఖమ్మంజిల్లాలో

ఖమ్మం, మధిర, కొత్తగూడెం ఇల్లెందు భద్రాచలంపట్టణాల్లో సంపూర్ణంగా హర్తాళ్ జరిగింది.

ఖమ్మం పట్టణంలో కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీలు సంయుక్తంగా హర్తాళ్‌కు పిలుపు యిచ్చాయి.

తెల్లవారిజామునుండి వీధుల్లోరెండు వాలంటీర్లు తిరుగుతూ బంద్ కార్యక్రమాన్ని గురించి ప్రచారం చేశారు. ఎక్కడా పోలీసు మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు కూడా ప్రచారంలో పాల్గొన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. నాగేశ్వరరావు సంయుక్త కార్యదర్శి శ్రీ దొంతపాటి వెంకయ్య, జానపద సభ్యులు శ్రీ రజబ్‌అలి, మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ మంచికంటి రామకృష్ణారావు, శ్రీ చిర్రావూరు లక్ష్మీనర్సయ్య, బంద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఖమ్మం గ్రేయిన్ మార్కెట్లు పూర్తిగా మూతపడి, నిర్మానుష్యంగా వుంది. హోటల్సు, సినిమాలు అన్ని వ్యాపార సంస్థలు మూసివేశారు.

విశాఖపట్టణంలో

విశాఖపట్టణంలో నేడు సంపూర్ణంగా హర్తాళ్ జరిగింది. షాపులు, హోటల్సు, సినిమాహాళ్ళు అన్నీ పూర్తిగా మూసివేశారు. బస్సులు, రిక్షాలు, టాక్సీలు, ఆటో రిక్షాలు ఏవీ తిరుగాడలేదు.

చిట్టివలస, భీమునిపట్నంలలో

విశాఖజిల్లా చిట్టివలస, తగరపువలస, భీమునిపట్నాలలో నేడు సంపూర్ణ హర్తాళ్ జరిగింది.

కావలిలో

నేడు నెల్లూరు జిల్లా కావలిలో సంపూర్ణ హర్తాళ్ జరిగింది. కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీల నాయకత్వాన జరిగిన ఈ హర్తాళ్ మునిసిపల్, లారీ, ఇంకా తదితర కార్మికులు పాల్గొన్నారు.

పట్టణంలో అన్నిషాపులు మూసివేశారు. సాయంత్రం బహిరంగసభ జరిగింది.

నిడదవోలులో

నిడదవోలులో సంపూర్ణ హర్తాళ్ జరిగింది. సాయంత్రం గొప్ప ప్రదర్శన జరిగింది.

అనంతరం బహిరంగసభ జరిగింది.

గుడివాడలో

కృష్ణాజిల్లాగుడివాడలో నేడు కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీల, 20 ప్రజా సంఘాల నాయకత్వాన నేడు సంపూర్ణంగా హర్తాళ్ జరిగింది.

షాపులు, బంకులు, హోటల్సు అన్నీ మూసివేశారు.

భీమవరంలో

నేడు భీమవరంలో ఉమ్మడిగా హర్తాళ్ జరిగింది. అనంతరం పాతబస్టాండ్‌లో 1000 మందితో బహిరంగసభ జరిగింది.

గతరాత్రి సి. ఐ. టి. యు. నాయకులు శ్రీ కొల్లా వెంకటరత్నాన్ని అరెస్టుచేశారు.

ఆయనను ఎక్కడికీడికి కెళ్ళారో తెలియరావడంలేదు

చీరాలలో

చీరాలలో సంపూర్ణ హర్తాళ్ జరిగింది. హర్తాళ్ సందర్భంగా జరిగిన ప్రదర్శనలో బ్యాంకు ఉద్యోగులు, ఐ. ఎన్. టి. యు. సి., ఆర్. టి. సి., మునిసిపల్, టెలిఫోన్, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

అలమూరులో

అలమూరులో జయప్రదంగా హర్తాళ్ జరిగింది. కొంతమంది కాంగ్రెస్ అనుయాయులుకూడా హర్తాళ్‌లో పాల్గొన్నారు.

ప్రజాతంత్ర ఉద్యమపురోగతికికీలకమైన వ్యవసాయకార్మికరైతాంగ ఐక్యపోరాటం

అఖిలభారత వ్యవసాయ కార్మికసంఘం మహాసభలో శ్రీ చండ్ర రాజేశ్వరరావుఉద్ఘాటన

తెనాలి, మే 3

వారి వారి ప్రయోజనాల దృష్ట్యానే గాక దేశంలోని ప్రజాతంత్ర ఉద్యమ పురోగతికి వ్యవసాయ కార్మిక, రైతాంగ ఐక్యపోరాటాలకు అత్యంత కీలక ప్రాధాన్యం వుందని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడు ఉద్ఘాటించారు.

అఖిలభారత వ్యవసాయ కార్మికసంఘం మూడవ మహాసభను ప్రారంభిస్తూ అభివృద్ధి విరోధకులు తిరుగుబాటుకు తిప్పికొట్టడంలో చైతన్యవంతులైన వ్యవసాయ కార్మికులు తమవంతుపాత్ర నిర్వహించగలరని ఆయన పేర్కొన్నారు.

ఆయన ప్రారంభోపన్యాసం పూర్తిపాఠం యిలావుంది:

మనదేశ ప్రజలలో వ్యవసాయ కార్మికులు ఒక ముఖ్యభాగం. వారు సుమారు 15 కోట్లు అంటే మన దేశ జనాభాలో 26 శాతం వున్నారు. వీరు ప్రజలందరిలోను అట్టడుగునవుండి, దోపిడీకి గురికాబడే వర్గం. మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత, గత 26 సంవత్సరాల్లోను వీరికి జరిగిన మేలు అతిస్వల్పం. కష్టాలు, పేదరికమే వీరి ఆస్తి.

అనునన్నటికీ, గత ఐదు సంవత్సరాల్లోను దేశానికి సంభవించిన వివక్షకర పరిస్థితుల్లో వీరు అత్యంత ప్రముఖ పాత్ర నిర్వహించారు. కేంద్రంలో రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకుని, మన దేశ అభివృద్ధికర విధానాలను తిప్పికొట్టేందుకై అభివృద్ధి విరోధకులు చేసిన కుట్రలను విఫలం చేయడంలో వారు ప్రముఖ పాత్ర నిర్వహించారు. పారిశ్రామిక కార్మికులతోను, గ్రామీణ రైతాంగంతోను కలిసి ఆంధ్రప్రదేశ్ పట్టిక్యతా పరిస్థితులలో వీరు నిర్వహించిన నిర్ణాయక పాత్ర మన మనోఫలకాలపై వుంది. కీలక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో ఇటీవలజరిగిన రాష్ట్ర శాసనసభల ఎన్నికలలో మితవాద, అభివృద్ధి విరోధక పార్టీలను ఓడించి, కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినవి. ఈ పరిణామాలు మన దేశంలో ప్రజాతంత్ర ఉద్యమ పురోగతికి ఎంతగానో దోహదపడుతుంది. ఈ విధంగా వ్యవసాయ కార్మికులు, రైతాంగానికి లాభకరంగా ఐక్యసంఘటన ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభ్యుదయకర వ్యవసాయ సంస్కరణలను యీ సందర్భంగా ప్రత్యేకంగా పేర్కొనవలసివుంది. సుమారు 15 లక్షల మంది కౌలుదార్లు దున్నుబడిన భూములపై అమ్యతమిచ్చిన ప్రభుత్వం పూర్తి యాజమాన్యపు హక్కు కలిగించింది. ఇన్నాళ్ళు భూగరిష్ఠ పరిమితి చట్టం తీవ్రంగా అమలు జరపబడుతోంది. ప్రభుత్వానికి చెందిన, సాగులో లాయకైన అన్ని భూములు వ్యవసాయ కార్మికులకు; పేద రైతాంగానికి



పంచడం చెయ్యబడుతున్నాయి. తోటలకు పంపిణీచేస్తున్నారు. సాగులో లాయకీ కాని అన్ని భూములను స్వాధీనం చేసుకుని, వాటిని కూడా భూమిలేని వారికి పంచిపెట్టడం జరుగుతోంది. భూస్వాములకు చెందిన 7 లక్షల ఎకరాల మైదేయు పాలెట్టు భూములను స్వాధీనం చేసుకుని, అందులో కొంతభాగం భూములులేని వారికి పంచిపెట్టబడింది; భూస్వాముల తోటలలో గుడిసెలు వేసుకొని వుంటేవారందరికీ, వారువుంటే విశేష స్థలాంతైపూర్తిహక్కులు కల్గించబడ్డాయి. అంతేకాకుండా, వ్యవసాయ కార్మికులకు లక్షమ్రళ్ళ వసతి ప్రాంతించబడింది ఈ పథకం క్రింద నిర్మించబడిన యాభైవేల పక్కాఇళ్ళువారికి యివ్వబడ్డాయి. అంతేకాక, వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలు నిర్ణయించి, అమలు జరపబడ్డాయి. కనీసవేతనాలను అమలుజరపని యజమానులకు జరిమానాలు విధించిన చట్టాన్ని అమలుజరపబడింది కూడా. మన దేశంలో ప్రప్రథమంగా యిట్టి చర్య యిక్కడే అమలుజరపబడింది. ఇటీవలనే, ప్రమాదాలకు నష్టపరిహారం, ప్రావిడెంటు ఫండు, పనిచేసే భద్రతకల్పిస్తూ సమగ్రమైన చట్టం అమోదింపబడింది. ఆ విధంగా అమ్యతమిచ్చిన ప్రభుత్వం మన దేశంలోనిగ్రామీణ ప్రజలకు అత్యంతప్రోత్సాహకరమైన పనులనూ, యితర రాష్ట్రాలకు ఒక నమూనాగాను తయారైంది.

క్లిష్ట పరిస్థితి

ప్రియమైన కామ్రేడ్స్, నేడు మన దేశం ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్టమైన పరిస్థితులను గురించి కొన్ని మాటలు చెబుతాను. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నందువల్ల, మన దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్లిష్ట దశలో వుంది. నిరుద్యోగం, పేదరికం దేశంలో పెరిగిపోతున్నాయి. ప్రభుత్వలెక్కల ప్రకారమే మన ప్రజలలో 49 శాతం మంది పేదరికానికంటే తక్కువస్థితిలో వున్నారు. వీరిలో వ్యవసాయ కార్మికులు యానన్నందీ చేరి వున్నారు. ప్రజల జీవితాలు అత్యంత దయనీయంగా తయారయాయి.

(మిగతా 2 వ పేజీలో)

రైల్వే కార్మికులకు సంఘీభావం

తెనాలి, మే 3

14 లక్షల రైల్వే కార్మికుల న్యాయమైన డిమాండ్లపట్ల నేడక్కడ ప్రారంభమైన అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 3 వ మహాసభ సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది.

పౌరదుకాణాల ఏర్పాటు, లోనస్ వేతనాల హెచ్చింపు, 8 గంటల పనిదినం, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులతో సమానవేతనం వగైరా డిమాండ్ల సాధనకోసం రైల్వే కార్మికులు ఇటీవల సమ్మెనోటీసు ఇచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే.

సంప్రదింపులను బహిష్కరించి రైల్వే కార్మిక ఉద్యమాన్ని భగ్నం చేసేందుకు అన్ని సన్నాహాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని మహాసభ తీవ్రంగా ఖండించింది.

రైల్వే కార్మికులు సమ్మె చేయవలసిన స్థితికోసగక నెట్టబడితే దేశంలోని లక్షలాది వ్యవసాయ కార్మికులు వారికి సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తారని తీర్మానం హెచ్చరించింది.

రైల్వేకార్మిక నాయకుల అరెస్టుకు నిరసనగా బొంబాయి బంద్

బొంబాయి, మే 3

వామపక్ష కేంద్ర కార్మిక సంస్థల పిలుపుపై ఈ రోజు బొంబాయి బంద్ జరిగింది.

రైల్వే కార్మిక నాయకులు శ్రీ డాన్జి ఫెర్నాండెజ్ అరెస్టుపై నిరసనగా, నేషనల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఆర్. మార్గి మృతికి సంతాపంగా యీ బంద్ నిర్వహింపబడింది.

శ్రీ మార్గి విన్న పోలీసు కస్టడీలోనే మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే.

బంద్ రాత్రి 12 గంటలకు ప్రారంభం అయింది.

రైళ్ళు, బస్సులు, ఆటోలు పూర్తిగా నిలిచిపోయాయి. వచ్చిన, పయనమైన రైళ్లలో చెదిన ఒక్క రైలుకూడా కదలలేదు.

మహాలక్ష్మి రేస్కోర్సు రద్దాణా సంస్థ ప్రతి నిధి ఒకరు పత్రికలవారితో మాట్లాడుతూ బొంబాయి సెంట్రల్ డిపో నుండి ఒక్క బస్సుకూడా కదలలేదని చెప్పారు. అనేక నైతిక సర్వీసు బస్సులు పాత్ ఎల్ వద్ద నిలిపి వేయబడినాయి.

చెంబూర్, బైకుల్లావద్ద కొందరు బస్సులపై రాళ్ళు విసిరారు. 12 మంది గాయపడ్డారని పోలీసులు ఆరోపించారు.

హోటళ్ళు, దుకాణాలు మూత

నగరంలో దుకాణాలు, వాణిజ్యసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు పూర్తిగా మూసివేయబడినాయి, హోటల్సు పూర్తిగా బంద్ చేశారు.

ప్రతిరోజూ తమ వ్యాపారంలో మునిగి తేలే హాకర్లు ఒక్కరుగూడా కనబడలేదు.

రేవుల్లో లోడింగ్, అన్‌లోడింగ్ కార్యక్రమాలు స్తంభించి పోయాయి. జౌళి మిల్లులు పనిచేయడంలేదు.

హాస్పిటల్సు, వాటర్‌వర్క్సు, పాలు కేంద్రాలవంటి అత్యవసర సర్వీసులు బంద్ కార్యక్రమంనుండి మినహాయింపబడినాయి.

బంద్ కార్యక్రమం దృష్ట్యా బొంబాయి యస్. యస్. డి. టి. మహిళ విశ్వవిద్యాలయం పరీక్షలు వాయిదావేశారు. బొంబాయి సూపర్ సీనియర్ ఎంప్లాయీస్ బంద్‌లో పాల్గొన్నారు.

బంద్ కార్యక్రమాన్ని బ్యాంక్, యల్. ఐ. సి. యితర భీమాసంస్థల ఉద్యోగులు బలపరిచారు.

అరెస్టులు

బుధవారం రైల్వే ఉద్యోగులను గత రాత్రి అరెస్టు చేశారు.

ఒరిస్సాలో

ఒరిస్సాలోని వివిధ భాగాలలో 43 మంది రైల్వే యూనియన్ నాయకులను అరెస్టు చేసినట్లు అధికారయుతంగా తెలియచేస్తోంది.

అందులో రైల్వే ఉద్యోగులు 32 మందితో పాటు ఖుర్దారోడ్ డివిజన్ రైల్వేమెన్‌కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ శ్రీ జె పి ముస్తీ, ఖుర్దారోడ్ డివిజన్ స్టేషన్ మాస్టర్స్, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. మజుందార్ వున్నారు.

బెంగుళూరులో

లోకల్ రైల్వే సిబ్బందియూ యూనియన్ నాయకులు 6గురిని యీరోజు బెంగుళూరులో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలియ చేశారు.

మధ్యప్రదేశ్‌లో అరెస్టులు

మే 8వ తేదీన జరపతలపెట్టిన రైల్వే కార్మిక సమ్మెను పురస్కరించుకుని, మధ్యప్రదేశ్‌లో సుమారు 100 మంది రైల్వే కార్మికులను అరెస్టు చేశారు.

భోపాల్ రైల్వేస్టేషన్‌లోని సిబ్బంది యూనిఫాంలోనే 6గం. 8.00 ప్రాంతం రైల్వే కార్మిక నాయకుల అరెస్టులను నిరసనగా సమరానికి హాజరు కాలేదు.

కలకత్తాలో

కలకత్తాలో కొంతమంది రైల్వే కార్మికులతోసహా సుమారు 100 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

గోల్డెన్‌రాక్‌లో ప్రదర్శన

రైల్వేకార్మికనాయకుల అరెస్టులకు నిరసనగా గోల్డెన్‌రాక్‌లో సుమారు 5000 మంది రైల్వే కార్మికులు ప్రదర్శన, బహిరంగసభ

(మిగతా 3 వ పేజీలో)

సంప్రదింపులముందు నాయకుల విడుదల

—కార్యాచరణ కమిటీ డిమాండ్

న్యూఢిల్లీ, మే 3

రైల్వే ఉద్యోగుల కోర్కెలు పరిష్కరించేందుకు సంప్రదింపులు జరపాలని ప్రభుత్వం "చిత్తశుద్ధితో" వ్యవహరించాలంటే నిర్బంధం చేసి అరెస్టుచేసిన యూనియన్ నాయకులను విడుదల చేయాలని రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణ కమిటీ నేడు తెలియచేసింది.

కార్యాచరణ కమిటీ రేపు రోజు ఉపవాసం పాటిస్తుంది. సంప్రదింపులు ప్రారంభించే ముందు సమ్మె నోటీసు ఉపసంహరించుకోవాలన్న రైల్వే మంత్రి ఎల్. ఎన్. మిశ్రా డిమాండ్‌ను కార్యాచరణ కమిటీ తిరస్కరించింది.

మే 8 ఉపవాసం అనుగుణంగానుండి ప్రారంభం కానున్న సమ్మె పోరాట సన్నాహాలను ఉధృతం చేయవలసిందిగా కార్యాచరణ కమిటీ రైల్వే ఉద్యోగులకు పిలుపునిచ్చింది.

సమాలోచనంతరం కార్యాచరణ కమిటీ ఒక వ్యతిరేక ప్రకటన విడుదలచేస్తూ తమ డిమాండ్ల సాధనకు సమ్మె మినహా మరో ప్రత్యామ్నాయం మార్గం లేదని తెలిపింది. ప్రస్తుత సమ్మెకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది.

కార్యాచరణ కమిటీ యింకా యిలా తెలియచేసింది:

"రైళ్ళు పూర్తిగా స్తంభించిపోయాయి. జాతీయ ఆర్థికవ్యవస్థ మరింత నష్టం జరుగుతూ వుంటాయంటే, ప్రధానమంత్రి

(మిగతా 3 వ పేజీలో)

విశాలాంధ్ర

1974 మే 4 శనివారం

ఘాతుకం

రైల్వే ఉద్యోగులు రెచ్చగొట్టి, నమ్మకు మారికొట్టి ఆపైన నిర్బంధ పన్నులద్వారా వారి ఉద్యమాన్ని అణచి వేయాలనే దుష్ట పన్నాగంతో రైల్వే మంత్రిత్వశాఖ, రైల్వేబోర్డు వ్యవహరిస్తున్నాయి. కాకపోతే ఏ నెపాన సంప్రదింపులు జరుగుతుండగానే దేశ వ్యాపితంగా ఉద్యోగుల నాయకులను, అరెస్టు చేయగలదా?

అదీగాక రైల్వేబోర్డు తెలివిగుమతనంతో విరంకుశంగా వ్యవహరిస్తున్నది. కొందరు ఉద్యోగుల సంఘాలన్నిటితో చర్చలు సాగించబూనక ఏకాకి చేసింది. జనవరి - ఫిబ్రవరి మాసాలలోనే అరెస్టులకు పూనుకొంది. అనేకమందిని ఉద్యోగాలనుండి డిస్మిస్ చేసింది. ప్రతీకార చర్యలను తీసుకుంది. ఎస్.ఎఫ్.ఐ.ఆర్. మరియు మిగిలిన సంఘాలు సమన్వయ కార్యాచరణ కమిటీగా ఏర్పడిన తరువాతనే చర్చలలో పాల్గొంటున్నది. ఒక వైపున ఉద్యోగుల ప్రతిపాదనలలో ప్రతి ఒక్క కోరికకు రైల్వేబోర్డు పరాకారించింది. ఆ తరువాత కార్మికమంత్రి జోక్యంతో సంప్రదింపులలో కొంత అభివృద్ధి కన్పించింది. తిరిగి రైల్వేమంత్రి ఉపమంత్రి ఎల్.ఎన్.మిశ్రా ఖురేషీలు స్వయంగా చర్చలలో పాల్గొన్నా, నానుర్యస్య సంప్రదింపులద్వారా పరిష్కారానికి వుండనలసిన చిత్తశుద్ధి, ఆకురతిమాత్రం కొరవడినదనాయి ఖురేషీ తండ్రి మరణించటంతో ఆయన చర్చలలో పాల్గొనేందుకు వీలులేకపోయినా, మిశ్రా పాల్గొని చర్చలు కొనసాగించవలసిందిపోయి, అకారణంగా వాయిదా వేసి కాలయాపనకు పూనుకొన్నది ప్రభుత్వం. సంప్రదింపులుద్వారా పరిష్కారమయ్యేందుకు ప్రభుత్వం చేయగలిగినంత చేసినదనటం వంచన మినహా మరేమీ కాదు.

రైల్వే ఉద్యోగులు, ప్రభుత్వం సంప్రదింపుల కృషి మధ్యలోనే బోనస్సు విల్వలను సమకూర్చుకోవాలనే మిషతో ఆకస్మికంగా వాసింజర్ రైళ్ళను రద్దుచేసింది ప్రభుత్వం. ప్రయాణీకులను ఇబ్బందుల పాలుచేసి, సమ్మెపట వారిలో ముందుగానే విముఖత్వం కల్గించే దుష్ట ప్రయత్నం కాక ఇది మరేమిటి? మే 1 వ తేదీన మినిట్స్ తుదిరూపం ఇచ్చేందుకు ఢిల్లీలో రైల్వే మంత్రికి, సమన్వయ కమిటీ సభ్యులైన పార్వతి కృష్ణన్, జి. ఎస్. గోఖలే, ఎన్. ఎఫ్. ఐ. ఆర్. నాయకుడు, ఎ. పి. శర్మల మధ్య చర్చలు జరిగాయి, తిరిగి 2వ తేదీన చర్చలు కొనసాగనున్నాయి. అంతలోనే సమన్వయ కమిటీ ముఖ్య నాయకులైన జార్జి ఫెర్నాండెజ్‌తో సహా దేశవ్యాపితంగా వందల మందిని అరెస్టు చేయటం సంప్రదింపులద్వారా కాక నిర్బంధ విధానంద్వారా సమస్యను పరిష్కరించటానికి ప్రభుత్వం సిద్ధపడినట్టు స్పష్టమవుతున్నది. ఇది ప్రభుత్వ నిర్లక్ష్య, బాధ్యతా రాహిత్య విధానంగానే పరిగణించలేం. ఇది కార్మికవర్గ వ్యతిరేక, విచ్ఛిన్నకర విధానం. దేశాన్ని సంక్షోభానికి నెట్టే విపత్కర విధానం.

రైల్వే ఉద్యోగులను చీల్చటంద్వారా, అరెస్టులద్వారా ప్రభుత్వం సాధించ గల్గేది, ప్రజాగ్రహంకాని శాంతికాదు. ప్రభుత్వ నిర్బంధ విధానానికి వ్యతిరేకంగా రైల్వే ఉద్యోగులకు సంఘీభావంగా పెద్దపెట్టున ప్రదర్శనలు జరుగుతున్నాయి. బొంబాయిలాంటి చోట్ల బంద్, మరికొన్ని చోట్ల ఆకస్మిక సమ్మెలు జరిగాయి. ప్రజలలో వ్యక్తమవుతున్న ఆగ్రహానికి నిదర్శనాలు.

అరెస్టు చేసినవారిని విడుదలచేసి సామరస్య వాతావరణం సృష్టించటం ద్వారా, సంప్రదింపులు సాగించటానికి ప్రభుత్వం ఇప్పటికైనా సిద్ధపడి విజ్ఞత ప్రదర్శించగలదా? లేక నిర్బంధవిధానం కొనసాగించి సమ్మెను అనివార్యంచేసి దేశాన్ని సంక్షోభంలో ముంచుతుందా?

భారత-ఇరాన్‌ల మధ్య నౌకారవాణా ఒప్పందం

సంయుక్త ప్రకటనలో వెల్లడి

టెహరాన్, మే 2

భారత ఇరాన్‌ల మధ్య నౌకారవాణాకై రెండు దేశాలమధ్య జరిగిన చర్చలలో నేడు అంగీకారం కుదిరింది.

ప్రవచంపలో ఇలాంటిదానా నిర్వహణం ఇదే ప్రథమమని చెప్పబడుతుంది. ఒప్పందం మేరకు 100 కోట్ల యూనిట్ల డాలర్లకు రూపాయి ఇరాన్ బదిలీ చేస్తుంది. రెండు దేశాలమధ్య ఆర్థిక సహకారానికై జరిగిన ఈ ఒప్పందం "అవగాహన పత్రంగా" పేర్కొనబడుతుంది.

ఇరాన్‌లో భారత ప్రధాని శ్రీమతి గాంధీ 4 రోజుల పర్యటన జరుపుతున్నారు. ఈ సందర్భంగా చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం వెల్లడించారు.

కర్ణాటకలో పంచదార మిల్లు నుండి వెలువడుతున్న కాలుష్యకారణంగా ఉత్పత్తి ఆగిపోయి రోజుకు 3 లక్షల నష్టం వస్తున్నదని యజమానులు ఆరోపించారు. ఆ నీరు అక్కడ ఇనుపముక్క మింగినదాని కంటే కొద్దిపాటి రోజుల ఇరాన్‌కు చేరుతుంది. అంటే సరాసరి నిల్వలు జరిగినవి.

ఇందులో మొదటి ఇక్కడ ఉన్నవి రవాణా జరుగుతుంది. ఇరాన్ నుండి, సర్వేపల్లి, తిప్పు, ఉక్కు, ఉత్పత్తులు. నాగేశ్వరి, మ్యాన్‌గనీస్ ధాతువు మరియు పెట్రోలియం ఉత్పత్తులు సరఫరా చేస్తుంది. ఇరాన్ నుండి ఇనుము, ఉక్కు, రసాయనాలు, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులు, ఖనిజాలు, ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు, పండ్లు, పశువులు, పాలు, పాల పదార్థాలు, పత్తి, పత్తి వస్త్రాలు, పట్టు, పట్టు వస్త్రాలు, రసాయనాలు, ఔషధాలు, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులు, ఖనిజాలు, ఇనుము, ఉక్కు, యంత్రాలు, రవాణా సాధనాలు, ఇంజనీరింగ్ పరికర

అభివృద్ధి కార్యక్రమాల్లో విద్యార్థుల ఇతోధిక పాత్ర

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో డా॥ వాయుదమ్మ ఉద్ఘాటన

తిరుపతి, మే 3

అభివృద్ధి కార్యక్రమాలలో విద్యార్థులు మరింత ఎక్కువగా పాల్గొనడానికి వీలుగా విద్యావ్యవస్థలో మరింత మార్పులు తీసుకురావలసి యున్నదని 1 వ అదనపు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ప్రధానోపన్యాసకులు, పారిశ్రామిక మండలి రైజర్ - అనలర్ ప్రొఫెసర్ వై. వాయుదమ్మ తమ పట్టభద్రవిద్యార్థోపన్యాసంలో (ప్రసంగిస్తూ అన్నారు. వారి అనుభవం కోసం విద్యార్థులు వ్యవసాయ క్షేత్రాలలోగాని, కర్మాగారాలలోగాని ఎక్కువ కాలం పని చేయడానికి అవకాశం కల్పించాలని అయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థులలో తగ్గుదలనున అవసరం ఎంతైనా ఉందన్నారు.

1969 నుండి 1974 వరకు జరిగిన అభివృద్ధిని సమీక్షిస్తూ విశ్వవిద్యాలయ కార్యక్రమాలు ఈ కాలంలో 105 మంది పి. హెచ్. డి. చేసినట్లు చెప్పారు. శ్రీ ఆర్. కె. వారాయణ్, కుమారి యామిని కృష్ణమూర్తి, శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్య, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, డాక్టర్ నాయుదమ్మ, శ్రీ వి. యస్ రెడ్డి, శ్రీ ఎస్. తిరుపతిరావులకు విశ్వవిద్యాలయ బహుమతులు శ్రీ అందూభాయ్‌దేశాయ్ గౌరవ డాక్టరేట్‌లను ఒసంగారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కాలాలా ప్రిన్సిపాల్ శ్రీ రామకర్ణ వందన సమర్పణ చేశారు.

డాంగే విమర్శ

(1 వ పేజీ తరువాయి)

దింపిన మినిట్సు మే 1 వ తేదీ ఉదయం రాయాలని నిర్ణయించడమైనది. కాని, రైల్వే బోర్డు మినిట్సు తప్పుదారి పట్టించేవిగా వున్నాయని కార్యావరణ సంఘ సభ్యులు అభిప్రాయపడి అందుకు వారు విరసన తెలిపారు. మినిట్సుపై సంతకాలు జరిపేందుకు నేటికంటే ముందు 10.00లకు రావలసిందిగా రైల్వే మంత్రిత్వశాఖ వారికి తెలియజేసింది. కాని తెల్లవారు యామున ఫెర్నాండెజ్ (సభ్యులను అరెస్టు చేశారు.

కార్మికులపై పునుండి తీవ్రంగా దాడులు కొనసాగిస్తుండగా, మంత్రివర్గం కూడా వాటి తీవ్ర స్వభావాన్ని గురించి అంగీకారం తెలియజేసిన పరిస్థితిలో నేటి ఉదయం ఎముల రైల్వేకార్మికులను అరెస్టుచేయడం ప్రభుత్వం ముందుగానే ఆలోచించి ఒక పథకం ప్రకారం జరిపిన దౌర్జన్యమే.

భారత ప్రభుత్వం పరస్పర విరుద్ధమైన రెండు విధానాలను కొనసాగిస్తోంది. కనీస వేతనాలు ప్రయత్నిస్తున్నట్లు ప్రజలకు చెప్పుకోవడానికి సంప్రతింపులు జరిపేందుకు ప్రయత్నించడం ఒక విధానం కాగా. యావత్తు ఉద్యోగులను భయపెట్టి, నిర్బంధ విధానాన్ని అమలుజరపడం రెండవవిధానం.

నిర్బంధ విధానాన్ని అమలు జరిపేందుకే నిశ్చయించుకొని, అందుకు అవసరమైన ముందు ఎర్పాట్లు చేసుకోవడానికి సంప్రతింపు అను ముసుగుగా వినియోగించుకోవడానికి ప్రభుత్వం సంప్రతింపులను ప్రారంభించిందో, భారత ప్రభుత్వంలోను, దానికి పాలక పార్టీలోను కార్మికవర్గ సమస్యల పట్ల మితవాద స్వభావంతో కూడిన మార్పు వచ్చిందో మాకు తెలియదు అని డాంగే వ్యాఖ్యానించారు.

శ్రీ పి. రామ్మూర్తి

రైల్వే కార్మిక నాయకులను అరెస్టు చెయ్యడం ద్వారా, రైల్వే కార్మికులతో సంప్రతింపులు జరపవలసినదిగా ప్రభుత్వం నిర్బంధించుకుందని అర్థం అవుతోందని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

తాము చర్చలకు సిద్ధంగానే వున్నామని ప్రభుత్వం చేసిన ప్రకటనలు మోసపూరితమని వర్తకులు వారితో మాట్లాడుతూ అయన అన్నారు.

శ్రీ ఎ. కె. గోపాలన్

జార్జ్ ఫెర్నాండెజ్, తదితర రైల్వే కార్మిక నాయకుల అరెస్టుకు నిరసనగా పార్లమెంటులో మార్క్సిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ తీవ్రంగా ఖండించారు.

రైల్వే కార్మికులపై ప్రభుత్వం ప్రారంభించిన నిర్బంధ దాడుల దృష్ట్యా మే 8 వ తేదీన సమ్మెచేయ్యడంతప్ప వారికి మరోక ప్రత్యామ్నాయం లేదని ఆయన అన్నారు.

అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్

జార్జ్ ఫెర్నాండెజ్, ప్రభృతుల అరెస్టులకు నిరసనగా శుక్రవారం నాడు బొంబాయి, న్యూఢిల్లీలలో బంద్ జరపడం ద్వారా, రైల్వే కార్మికుల ఉద్యమంపట్ల సంఘీభావం వ్యక్తం చేయవలసిందిగా వార్తాపత్రికలు, న్యూస్ ఏజెన్సీలలో పనిచేసే జర్నలిస్టులకు అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది.

బొంబాయిలో 16 మందికోసహా యింత వరకు సుమారు 800 మంది రైల్వే కార్మిక నాయకులను అరెస్టు చేసినట్లు తెలిపింది.

శ్రీ యస్. మధుసూదన్

రైల్వే నాయకుల అరెస్టులను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ యస్. మధుసూదన్, తంతి, తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ప్రేమనాథన్ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. కె. వ్యాస్ పంప్రదింపులు జరుగుకుండగా, రైల్వే కార్మిక నాయకులను అరెస్టు చేసినందుకు నిరసన తెలిపారు.

కార్యాచరణ కమిటీ

(1 వ పేజీ తరువాయి)

ఉద్యోగులు విధానరాహిత్యం ప్రభుత్వం నాయకుల నందరినీ విడుదల చేయాలని రైల్వే ఉద్యోగుల కోర్కెలను పరిష్కరించాలని. రైల్వే ఉద్యోగులను అణచివేయడానికి వీలుగా ఈ ఉద్యమానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేసే యత్నాలు నిర్బంధ హింసాయుత దమనకాండలకు పాల్పడ్డారన్నవారోపణతో కేసులు బనాయించే విధ్వంసకర శక్తుల పథకాల ఎట్ల అవసరత్తగా వుండాలని తెలిపింది.

మాలికి శ్రద్ధాంజలి

సమావేశం ప్రారంభంలో, సేషనల్ రైల్వే మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి మాలికి తోహర్తర్పించింది

పరీక్ష సమయంలో వూర్తి తోడ్పాటును ప్రకటించిన అన్ని ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసింది

శ్రీ సంబాజీ పాద్

దేశ వ్యాపంగా జార్జి ఫెర్నాండెజ్ తదితర రైల్వే కార్మిక నాయకులను అరెస్టు చెయ్యడం, ప్రభుత్వం జరుపుతున్న సంప్రతింపుల మోసపూరితమని రుజువుపరుచుకుని మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేటిరాత్రి పత్రికల వారితో చెప్పారుకూడా వ్యాఖ్యానించారు.

గుజరాత్

అరెస్టులకు నిరసనగా గుజరాత్ మొత్తంగా రైల్వే కార్మికులు ఆకస్మిక సమ్మె ప్రారంభించారు. దాంతో దాదాపు రైళ్ళన్నీ రద్దు కావటమో, ఆగిపోవటమో విభిన్న ప్రాంతాలలో నిలిచిపోవటమో జరిగింది. వేలాది ప్రయాణీకులు అహ్మదాబాద్ తదితర రాష్ట్రంలోని ప్రధాన రైల్వే స్టేషన్లలో, రైళ్ళను రద్దుచేసే వివరి విమిషం వరకు నిలిచి పోయారు.

పశ్చిమ కోటనుండి

రైల్వే ఉద్యోగుల ఆకస్మిక సమ్మె పలితంగా ఎత్తాకోటనుండి వెళ్ళే, అక్కడకు వచ్చే రైళ్ళ సర్వీసులు నిలిచిపోయినట్లు అధికారి ఒకరు విలేకరులకు తెలియజేస్తున్నది.

పూనాలో

పోలీసు కస్టడీలో సేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఆర్. మాలాగి మృతిపట్ల తీవ్ర ఆగ్రహం తెలియజేస్తూనే పూనాలోని రైల్వే ఉద్యోగులంతా నేడు ఆకస్మిక సమ్మె చేశారు.

ఉద్యోగులంతా డ్యూటీలు వదిలి స్టేషను నూనరికి వెంటెంటు ఆఫీసు బైట ప్రదర్శనలు జరిపారు. రైళ్ళన్నీ ఆగిపోయాయి.

నిరవధిక సమ్మె

రేపు ఉదయం నుండి నార్తరన్ రైల్వేమెన్స్ యూనియన్ సభ్యులు నిరవధిక సమ్మె చేస్తారని యూనియన్ కార్యదర్శి శ్రీ టి. యస్. దాసాను తెలిపారు.

యూనియన్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు కార్యాచరణ కమిటీ సమావేశంలో యీ నిర్ణయం తీసుకోనబడిందని అయన తెలియజేశారు.

పని నిలుపుదల

ఉత్తరాది రైల్వేల ప్రధాన కార్యాలయ ఉద్యోగులు యీ రోజు మధ్యాహ్నంనుండి పని నిలుపుదల సమ్మె ప్రారంభించారు.

అల్హాబాద్ డివిజన్ సూపరింటెండెంట్ కార్యాలయం ఉద్యోగులు కూడా ఒకగంట పని నిలుపుదల సమ్మె చేసినట్లు ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ ద్వారా తెలియవచ్చింది.

మదురైలో ప్రదర్శన

1500 మంది రైల్వే ఉద్యోగులు డివిజనల్ ఆఫీసుముందు ప్రదర్శన చేశారు.

తర్వాత అరెస్టయినవారిని విడుదలచేయాలని డిమాండ్ చేస్తూ రైల్వే కాలనీగుండా పూరేగింపు జరిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు.

మినిస్టీరియల్ ఉద్యోగుల సమ్మె

ఈశాన్య రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు మినిస్టీరియల్ ఉద్యోగులు ఈ రోజుమధ్యాహ్నంనుండి సమ్మె చేశారు. అనంతరం వూరేగింపుగా నార్తరన్ రైల్వే డివిజనల్ ఆఫీసుకు వెళ్ళి అక్కడి ఉద్యోగులను సమ్మెలో చేరవలసిందిగా కోరారు.

భారత మహిళా మండలి వార్షికోత్సవం

విజయవాడ, ఎప్రిల్ 28

పట్టణ భారత మహిళామండలి 39 వ వార్షికోత్సవం నేటి సాయంత్రం జరిగింది.

పురుషులతో సమానంగా అన్ని రంగాలలో హక్కులు కోరుకున్నట్లుతే మహిళలు ప్రథమంగా గృహిణిగా తమ బాధ్యతలను నిర్వహించాలని ప్రధాన అతిథి శ్రీమతి పి. సీతారామమ్మ అన్నారు. మహిళా మండలి శ్రీమతి యు గౌరీమణి అధ్యక్షత వహించారు

కార్యదర్శి శ్రీమతి జి. అన్నపూర్ణమ్మ నివేదిక సమర్పించారు. శ్రీమతి పి. హెచ్. సౌమ్యసుందరి వందన సమర్పణచేశారు శ్రీరాజశేఖర్ పాండే మిమిక్రీ, కళాభారతివారి ఎక్‌డిన్‌కాలుల్తా నాటికప్రదర్శన జరిగాయి.

సిక్కిం కాంగ్రెస్‌బలం 30 కి పెరుగుదల

గాంగ్‌టక్ ఎప్రిల్ 30

మొత్తం 32 మంది సభ్యులుగల సిక్కిం శాసనసభలో సిక్కిం కాంగ్రెస్ బలం నేడు 30 కి పెరిగింది. ప్రతిష్టాకరమైనదిగా భావింపబడుతున్న సంపా నియోజకవర్గం నుంచి సిక్కిం కాంగ్రెస్ అభ్యర్థి కాన్గా గొంబోలామా ఎన్నికైనట్లు నేడిక్కడ ప్రకటింపబడింది.

వ్యవసాయ కార్మిక మహాసభ సంరంభం:

అరుణపతాకాలకు ఘనస్వాగతం

వందలాది ప్రతినిధుల రాక

(విశాలాంధ్ర విలేకరి)

తెనాలి (కాటూరు రామస్వామినగర్), మే 3

అఖిల భారత బీడీ మజ్దూర్ యూనియన్ మూడవ మహాసభ సందర్భంగా మృతవీరుల సంస్మరణార్థం రాష్ట్రంలోని వివిధప్రాంతాల నుండి ఇక్కడికి నేటి ఉదయం 10 గంటలకు వచ్చిన ఏడు అరుణ పతాకాలను వి. యస్ ఆర్. కాలేజీలో ఏర్పాటుచేసిన మృతవీరుల స్థూపంవద్ద అఖిలభారత బీడీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కాతముత్తు (యం.పి.) స్వీకరించారు.

జనగామ తాలూకా కడవెండినుండి దొడ్డి కొమరయ్య సంస్మరణార్థంగా తెచ్చినజెండాను శ్రీ మీసాలగోపయ్య, వినుకొండతాలూకా కనుమలు దెడుపునుండి తెచ్చిన జెండాను శ్రీ వి. శవప్రసాద్ అందజేశారు

దివిసీలాలూకా నుండి మృతవీరులు మాలెంపాటి బాలభాస్కరరావు వీరనారి విమ్మక్కు, వల్లపల్లి నారాయణరావు, రాని భీమారావు, వంద్ర రామలింగయ్య సంస్మరణార్థం తెచ్చిన జెండాలను వరుసగా శ్రీ ప్రతాప్, వంద్ర రాజకుమారి, నాదెండ్ల నాగయ్య, మాలెంపాటి అజాన్, కె దేవసుందరరావులు అందజేశారు.

మేళతాళాలు, బ్యాండు వాయిద్యాలతో తెచ్చిన ఈ జెండాలను బారులుతీరి నిలబడివున్న ప్రతినిధులు, రెడ్ షర్ట్ వలంటీర్లు అర్ధ చంద్రాకారంలో నిలబడివున్న అఖిల భారత నాయకుల సమక్షంలో శ్రీ కాతముత్తు స్వీకరించారు. వీరిలో శ్రీయుతులు వంద్ర రాజేశ్వరరావు, భోలా ప్రసాద్ (యం. పి) పి. కె కొడియన్ (వ్యవసాయ కార్మిక సంఘకార్యదర్శి) శ్రీమ. బెన్నీ (వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి) బాసుసింగ్‌రావూ (యం. పి.), పి పి. రామచన్ (కేరళ రాష్ట్రవ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు), యర్. మహాపాత్ర (యం. పి.), భోలా మాలజీ (యం. పి.), గుజ్జల యల్లమందా రెడ్డి, కొంద్రు సుబ్బారావు, వర్ధనేపయ్య, వెంగమనాయుడు, పూల సుబ్బయ్య, శ్రీమతి

ఆంధ్రపత్రిక వజ్రోత్సవం

విజయవాడ, మే 2

ఆంధ్రపత్రిక ఉద్యోగులు, ఆంధ్రపత్రిక వజ్రోత్సవ వేడుకలు మే 1వ విజయవాడలో ఘనంగా జరుపుకున్నారు.

ఉదయం కార్యక్రమానికి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు మంత్రులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. స్థానిక ఆలిండియా రేడియో డైరెక్టరు శ్రీ వి. రజనీకాంతరావు ఉపన్యసించారు.

సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. ఆలిండియా రేడియో డైరెక్టరు శ్రీ వి. రజనీకాంతారావు 'ఆంధ్రపత్రిక' కళాసమితికి ప్రాంగణోత్సవం చేశారు. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ఉపన్యసించారు.

శ్రీ పి. కనకాంబరరాజు రచించి దర్శకత్వం వహించిన 'మేమూ చరిత్రకారులే' సాంఘిక నాటికాన్ని ఆంధ్రపత్రిక ఉద్యోగులు ప్రదర్శించారు.

ఈ సందర్భంగా బాలికలచే నృత్య ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు.

రాజమండ్రిలో డిమాండ్ దినం

రాజమండ్రి, మే 2

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ ఫెడరేషన్ పిలుపునుసరించి ఇక్కడి తంతి, తపాలా సంఘాలు "డిమాండ్ దినాన్ని" జరిపాయి వారివారి ఆఫీసులముందు ప్రదర్శనలు జరిగాయి అనంతరం వారు టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లో సమావేశమై కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమర్పించిన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని తీర్మానంచేశారు.

స్పినోలా ప్రభుత్వానికి బ్రిటన్ గుర్తింపు

లండన్, మే 2

పోర్చుగీలో స్పినోలా నాయకత్వాన ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించింది. ప్రస్తుతం బ్రిటన్‌లో ఎర్పడిన్నట్టున్న పోర్చుగీస్ సోషలిస్టు నాయకుడు మేరియోసోర్స్‌తో ప్రధాని విల్సన్, విదేశాంగ మంత్రి కల్లహాన్ చర్చల అనంతరం ఈ నిర్ణయం వెలువడింది.

టి.వి.లో వాటర్‌గేట్ విచారణ ప్రసారం

కమిటీ అనుమతి

వాషింగ్టన్, మే 2

అధ్యక్షుడు నిక్సన్ వాటర్‌గేట్ వ్యవహారంలో అభిశంసించాలా వద్దా అనే విషయమై విచారణ సందర్భంగా సాక్ష్యాల నేకరణను టెలివిజన్ ద్వారా ప్రసారం చేసేందుకు అనుమతి యిచ్చేందుకు ప్రతినిధుల సభ న్యాయ కమిటి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కమిటీలో 38 మంది సభ్యులున్నారు.

బొంబాయిలో పోలీసు కాల్పులు

బొంబాయి, మే 3

సిద్ధార్థ కాలనీవద్ద రాళ్ళు విసురుకుంటున్న విమో బుద్ధిస్టు, శివసేన కార్యకర్తలపై ఈ రోజు ఉదయం పోలీసులు కాల్పులు జరిపారు.

ఈ రెండు వర్గాలను చెదరగొట్టడానికి పోలీసులు విపరయత్నం చేశారు.

లాఠీఛార్జీ, కాల్పులకు ముందు తమపై గూడా ఈ రెండు వర్గాలు రాళ్ళు విసిరాయని పోలీసుల కథనం. మొత్తం 20 మందిని అరెస్టు చేశారు.

వార్షిక ప్రణాళికాపత్రం

పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, మే 3

1974.75 వార్షిక ప్రణాళిక పెట్టుబడి మొత్తం రూ. 4843.88 కోట్లు, 5 నుండి 6 శాతం ఉత్పత్తి రేటు లక్ష్యంతో విధ్వరించబడింది.

ఈ వార్షిక ప్రణాళిక పత్రం నేడు పార్లమెంటు ఉభయ సభలకు సమర్పించబడింది ఐదవ ప్రణాళిక మొదటి సంవత్సరపు పెట్టుబడి గత సంవత్సరం (1973-74) ప్రణాళిక వ్యయంకన్నా 20 శాతం ఎక్కువ. వ్యవసాయ, పారిశ్రామికరంగాలలో ఉత్పత్తి లక్ష్యాలు సాధించినప్పుడే ఆశించిన ఉత్పత్తి రేటు సాధ్యమవుతుందని యీ పత్రంలో తెలుపబడింది.

రామచంద్రపురం, పెద్ద మాలపాడు, ఆళ్ళపాలెం, కొండవి, ఎనుగుపాడు, కోళ్ళదిన్నె, కొమటిగుంట, ముంబుమూరు, కడనూతల, కోపూరువల్లి, బోగలు, కొండపట్రగుంట, రైల్వేకాలనీ, పాతపట్రగుంట, గౌరవరం, ముసునూరు, లలో ప్రచారం జరిపారు.

ఈ పథకానికి తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీయుతులు వి. వి. సుబ్బారెడ్డి, బాలంరెడ్డి రమణారెడ్డి నాయకత్వం వహించారు.

కావలి తాలూకాలో ప్రచారం

కావలి, మే 3

కావలితాలూకా 20 గ్రామాల్లో తెనాలి వ్యవసాయ కార్మిక మహాసభను గురించి పైకిళ్ళ దళం ప్రచారం చేసింది.

ఎప్రిల్ 29 తేదీన 20 మంది కార్యకర్తలు పైకిళ్ళపై కావలి పట్టణం నుండి బయలుదేరి అయిదాదిన్నె, లింగంగుద్ద, వరలాదేవి, ఆహ్వాన సంఘం తరపున డాక్టర్ కె. వీరయ్య, జ్వాలారావు, బి. కృష్ణ సంఘం, లోకం వెంకటేశ్వరరావు ప్రభృతులు వున్నారు.

తమవారి శ్రీ కాతముత్తు భారత బీడీ మజ్దూర్ యూనియన్ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రతినిధులంతా వరుసగా వెళ్ళి మృతవీరుల స్థూపంవద్ద పుష్పాంజలి ఘటించారు.

కళాకారుల అవరణనూ, ప్రతినిధుల సమావేశం హాలునూ ఎర్ర జెండాలతోనూ, తోరణాలతోనూ తక్కువగా అలంకరించారు. ఉదయం అయ్యేసరికే వివిధ రాష్ట్రాల నుంచి, ఆంధ్ర ప్రదేశ్‌లోని ఎలు జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులతోనూ, మహాసభ ప్రదేశం కళకళ లాడాగింది. మహాసభ ప్రచార ద్వారం వ్యవసాయ కార్మికోద్యమ పితామహులు కాటూరు రామస్వామిపేరిట నెలకొల్పారు.

గుంటూరుజిల్లాలో వ్యవసాయ కార్మికోద్యమంలో పోరాడుతూ పోలీస్ కాల్పులకు ఇటీవల మల్లిఖార్జున శర్మ పేరిట మరో ద్వారాన్ని నెలకొల్పారు.

వి. యస్ ఆర్. కాలేజీ పాలకవర్గం వారు మహాసభ ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ ప్రత్యేక గేటు నెలకొల్పారు. తరువాత గొరికపాటి జోషప్, దొడ్డి కొమరయ్య ద్వారాలు నెలకొల్పారు.

ఈ మహాసభకు తమిళనాడులోని తంజావూరుజిల్లానుండి 49 మంది, వంగాణ రాష్ట్రంనుండి 60 మంది రావటం విశేషం మహిళా ప్రతినిధులు 50 మందితోసహా యిప్పటికే 800 మంది చేరుకున్నారు.

వేములదీవి గ్రామంలో

నర్సాపురం తాలూకా వేములదీవి గ్రామంలో వ్యవసాయ కార్మిక మహాసభను గురించి ప్రచారం జరిగింది.

ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీయుతులు వడాల శ్యామసుందరరావు, మన్నే సత్యనారాయణ ప్రభృతులు నాయకత్వం వహించారు.

రెండున్నర ఎకరాల రైతును లెవీనుండి మినహాయించాలి

తూ॥గో॥జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం డిమాండ్

రాజమండ్రి, ఎప్రిల్ 28

2½ ఎకరాల రైతును లెవీనుండి మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తీర్మానించింది.

ఈ కార్యవర్గ సమావేశం యీ నెల 22, 23 తేదీలలో రాజమండ్రిలో శ్రీ పాలదర్ల వసంతరావన్న అధ్యక్షతన జరిగింది.

భూములున్నవారు గ్రామాల్లో లేకపోతే లెవీ నోటీసులు కౌలు రైతులమీదనే అమలు జరపటం, రైతులు ఎను అవసరాలకై మార్కెటులో అమ్మే ధాన్యాన్ని మిల్లుపట్టకోని ఆ ధాన్యాన్ని భూస్వాముల లెవీగా జమకట్టే భూస్వాముల దగ్గర ముదరా పుచ్చుకోవటం జరుగుతుంది. భూస్వాములతమవద్దధాన్యాన్ని నిల్వచేసి అధికరేటుకు అమ్ముకొనే అవకాశం కలుగుతున్న యీ విధానాన్ని ప్రభుత్వం సరిదిద్దించి భూస్వాములనుండి లెవీ ధాన్యాన్ని వేసరించాలని పైతీర్మానంలో కోరారు.

దేవాదాయ ధర్మాదాయ భూములు కౌలు రైతులు వికాయించుకోవడం లేక్కజూపనివారి డిపార్టుమెంటువారు, (ట్రస్టీలు వారిని భూముల నుండి తొలగించాలని చేస్తున్న ప్రయత్నాల నుండి రైతులకు రక్షణ కలిగించాలని మరో తీర్మానంలో ప్రభుత్వాన్ని కార్యవర్గం కోరింది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చినపుడు కౌలు రైతులకు న్యాయం కలుగజేస్తామని హామీ యిచ్చారు. కౌలు రైతులు తమ హక్కులను కాపాడుకోవేందుకు సంఘటితం కావలసిందిగా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

విద్యుత్ ఉద్యోగులకు 8.33 శాతం బోనస్ 1973-74 సంవత్సరానికి

హైదరాబాద్, మే 1

1973-74 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డుకు చెందిన 5 వేల మంది ఉద్యోగులు 8.33 శాతం బోనస్ పొందుతారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులశాఖ (రోడు, భవనాలు)

చిన్న టెండరు నోటీసు

నెంబరు 2/74-74 తేది 19-4-74

ఎల్. ఏస్. కాంట్రాక్టు పారంలో ప్రతిదానికి ఎనుగా పేర్కొనబడిన క్లాసులో పి.డబ్ల్యు.డి. (ఆర్. అండ్ బి)లో రిజిష్టరు చేయబడిన కాంట్రాక్టర్ల నుండి సీలుచేయబడిన టెండర్లను సూపరింటెండింగు ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్. అండ్ బి.) ఏలూరు సర్కిల్ వారి ఆఫీసులో 5-6-74 సాయంత్రం 3.30 గంటల వరకు స్వీకరిస్తారు దీనిని అదే రోజు సాయంత్రం 3.40 గంటలకు తెరుస్తారు.

ఇతర కాలంలో రిజిష్టరు కాండియున్న కాంట్రాక్టర్లు టెండర్ షెడ్యూళ్ళ అప్లికేషన్‌తోపాటు వారి రిజిస్ట్రేషన్ సాక్ష్యాధారాలను కూడా చూపాలి.

ఎర్నెస్టుమనీ డిపాజిట్ లేని టెండర్లు పూర్తిగా తిరస్కరింపబడతాయి.

వరుస సంఖ్య	పని పేరు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు అరేడు	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ 1½% శాతం బిడ్ డిపాజిట్	5% శాతం బిడ్ డిపాజిట్	పనిపూర్తి కాలం	పనిపూర్తి కాలం
1	2	3	4	5	6	7	8
1.	గుంటూరు-అమరావతి రోడ్డులోని 13 కి.మీ. మీ మండి వయా కాడికొండ రాయపూడి సబ్-వర్క్స్ మీదుగా మంగళగిరికి రోడ్డు దాగుచేయుట: మంగళగిరి రాయపూడి రోడ్డు 16 36 కి మీ. నుండి కాడికొండ-రాయపూడి రోడ్డు 14.30 కి. మీ. వద్ద కలిపేటట్లు అడ్డరోడ్డు వేయుట	గుంటూరు	63/-	2420/-	1610/-	12 నెలలు	I నుండి III
2.	పై విధముగనే రిపబ్ వర్క్స్ మంగళగిరి రాయపూడి రోడ్డులోని 7వ కి. మీ నుండి 12.80 కి. మీ వరకు దాగుచేయుట	"	63/-	4500/-	3000/-	"	"
3.	8 కి. మీ నుండి 10 కి. మీ వరకు పాత మద్రాసురోడ్డు దాగుచేయుట సబ్ - వర్క్స్ పి.డి.పనులు గుంటూరు - నర్సారావు రోడ్డులోని పాత మద్రాసు రోడ్డు ఎమ్ 5/6 వద్ద బ్రిడ్జి పునర్నిర్మించుట	"	105/-	7500/-	5000/-	"	"
4.	ఏలూరు-కొల్లేరు వరకు రోడ్డు 0 కి. మీ. నుండి 3 40 కి మీ. వరకు బాటపడ్డ వరకు ప్రత్యేక రిపేరులు	ఏలూరు	63/-	3000/-	2000/-	"	"

టెండరు డాక్యుమెంట్లు కొరకు దరఖాస్తులను సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. (ఆర్. అండ్ బి.) ఎలూరు సర్కిల్, ఎలూరుకు పంపాలి. దీనితోపాటు తిరిగి వాపసు చేయబడనటువంటి టెండరు షెడ్యూళ్ళ ఖరీదు క్రింద తలాన ఎంపవలెను. దీనిని "పి. డబ్ల్యు. III అదర్ రెమునెరేషన్ టు ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబా క్రింద జమ చేయవలెను. 20.5.74 సాయంత్రం 5 గంటలకుగాని, అంతకు ముందుగాగాని పని పేరును పేర్కొంటూ చేరవలసియుంది.

టెండరు షెడ్యూళ్ళ క్రింద డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరింపబడవు.

పని దినములలో 28.5.74 నుండి 31.5.74 సాయంత్రం 5 గంటల వరకు టెండర్ షెడ్యూళ్ళు ఇవ్వబడుతాయి.

గమనిక: టెండరుదారులకు టెండర్ షెడ్యూళ్ళను పోస్టులో పంపడం జరగదు. వర్కిల్ ఆఫీసులో తీసుకోవలయును.

(సం.) ఎస్. ఎస్. శాస్త్రి,
ఎ/సి సూపరింటెండింగ్ ఇంజనీర్,
(ఆర్. అండ్ బి.) ఏలూరు.

అభివృద్ధి కార్యక్రమాల్లో విద్యార్థుల ఇతోధిక పాత్ర

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో డా॥ వాయుదమ్మ ఉద్ఘాటన

తిరుపతి, మే 3

అభివృద్ధి కార్యక్రమాలలో విద్యార్థులు మరింత ఎక్కువగా పాల్గొనడానికి వీలుగా విద్యావ్యవస్థలో మరింత మార్పులు తీసుకురావడం అవసరమని యానెం 1 వ అదనపు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ప్రధానోపన్యాసకులు, పారిశ్రామిక మండలి రైజర్ - అనలర్ ప్రొఫెసర్ వై. వాయుదమ్మ తమ పట్టభద్రవిద్యార్థోపన్యాసంలో (ప్రసంగిస్తూ అన్నారు. వారి అనుభవం కోసం విద్యార్థులు వ్యవసాయ క్షేత్రాలలోగాని, కర్మాగారాలలోగాని ఎక్కువ కాలం పని చేయడానికి అవకాశం కల్పించాలని అయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థులలో తగ్గుదలనున అవసరం ఎంతైనా ఉందన్నారు.

1969 నుండి 1974 వరకు జరిగిన అభివృద్ధిని సమీక్షిస్తూ విశ్వవిద్యాలయ కార్యక్రమాలు ఈ కాలంలో 105 మంది పి. హెచ్. డి. చేసినట్లు చెప్పారు. శ్రీ ఆర్. కె. వారాయణ్, కుమారి యామిని కృష్ణమూర్తి, శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్య, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, డాక్టర్ నాయుదమ్మ, శ్రీ వి. యస్ రెడ్డి, శ్రీ ఎస్. తిరుపతిరావులకు విశ్వవిద్యాలయ బహుమతులు శ్రీ అందూభాయ్‌దేశాయ్ గౌరవ డాక్టరేట్‌లను ఒసంగారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కాలాలా ప్రిన్సిపాల్ శ్రీ రామకర్ణ వందన సమర్పణ చేశారు.

వివిధ ప్రాంతాల్లో మే దినోత్సవాలు

విజయవాడ, మే 3

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో మేడే దినోత్సవాలు వైభవంగా జరిగినట్లు మా కార్యాలయానికి వార్తలు అందాయి.

మచిలీపట్నంలో కమ్యూనిస్ట

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్.డబ్ల్యు.యస్) స్పెషల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్, విజయవాడవారికార్యాలయం

నెం. 2/74. **టెండరు నోటీసు** తేదీ 22-4-74

దిగువ తెలియుపర్యవసిత అనుబంధంలో పనులు చేయుటకుగాను నీటిపేన్ల టెండర్లు ఎక్కడ పారములో జిల్లా పరిషత్ యొక్క నిర్దిష్ట కంట్రాక్టర్లనుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. డబ్ల్యు. యస్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్, ఇద్దువారం విజయవాడవారి కార్యాలయమునందు 8.5.74 తేదీ మధ్యాహ్నం గం. 3.00 ల వరకు తీసుకోబడును. టెండర్లు తిరిగి అదేరోజు గం. 3.30 లకు (I. S. T.) అర్హులకి హాజరు అయిన టెండరుదార్ల లేదా వారి ఏజెంట్ల సమక్షములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. డబ్ల్యు. యస్. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్, విజయవాడ లేదా వారిచే నియమింపబడిన వారిచే తెరవబడును. టెండరు దాస్యమెంబ్లు 4.5.74 నుండి 7.5.74 వరకు కార్యాలయము పనిచేయు రోజులలో కార్యాలయము పని గంటలలో ఇవ్వబడును. టెండరు పెట్టదలచినవారు ప్రతివారికి టెండరు షెడ్యూళ్ళ ఖరీదు అనుబంధంలో తెలియపర్చినట్లు ఆయా జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్‌కు జమచేసి పరంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. డబ్ల్యు. యస్. విజయవాడ వారిపేర చెల్లించి అందు మీదట పొందిన చలానాతో సహా వ్రాతపూర్వక దరఖాస్తు దాఖలు చేయవలయును

పేర్కొనబడుతూన్న "xii A General Sales Tax" అనే హెడ్‌కు చెల్లించిన ప్రత్యేక చలాను, టెండరు షెడ్యూళ్ళకుగాను చెల్లించిన చలానాతో జతపరచి పంపవలయును. షెడ్యూళ్ళ ఖరీదు ఎటువంటి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టెండరు షెడ్యూళ్ళు యిచ్చి ఆఖరు తేదీ ఒక వేళ అసాధారణ సెలవుదినము అయినచో టెండరు షెడ్యూళ్ళు తరువాత పనిచేయురోజు మధ్యాహ్నం గం. 12.00 వరకు అమ్మబడును.

టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించిన తేదీ అసాధారణ సెలవుదినము అయినచో ఆ మరుసటిరోజు, నిర్ణయించిన సమయము వరకు తీసుకొని అదేవరంగా తెలియపర్చబడిన కాలములో తెరువబడును

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. ఆర్. డబ్ల్యు. యస్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్, విజయవాడ వారు కలిగి వున్నారు.

అన్ని రేటు అక్షరాలు సూచించు అంకెలతో రూపాయలు మరియు పైసలతో తెలియచేస్తారు.

ఇన్‌కంటాక్స్ లేదా సేల్సుటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు టెండరుతో తప్పక జతపర్చాలి.

దిగువ ప్రతివికి ఎదురుగా తెలియపరచినట్లు ఎర్నెస్టుమనీ డిపాజిట్ ఆయా జిల్లాపరిషత్ జనరల్ ఫండ్స్‌కు జమఅయ్యేలా ట్రెజరీలోగాని (లేదా) సేవింగ్స్ బాంక్ అప్ ఇండియాలో డిపాజిట్ చెల్లించిగాని అందుమీరకు పొందిన చలాను ప్రతి టెండరుతోనూ జతపరచి పంపాలి. ప్రతి టెండరు వరికి ఎర్నెస్టుమనీ డిపాజిట్ క్రింద ప్రత్యేక చలాను జతపర్చాలి. చెక్కులు/బ్యాంక్ డ్రాఫ్టులు మరియు నగదు ఎటువంటి పరిస్థితులలోనూ అంగీకరించబడదు. ఎర్నెస్టుమనీ డిపాజిట్ లేకుండా చేసిన టెండర్లు నిరాకరించబడును.

క్రమ సంఖ్య	పనియొక్క పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	పేట్రుటాక్సు	ఎర్నెస్టు మనీ డిపాజిట్	టెండరు షెడ్యూలు ఖరీదు మరియు జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్‌కు జమచేసిన ఎర్నెస్టుమనీడిపాజిట్	పని పూర్తి చేయు కాలము మాసములలో	జిల్లా పేరు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1.	కృష్ణాజిల్లాలో వణుకూరు గ్రామమునకు పి. డబ్ల్యు. యస్. స్కీము యొక్క డిస్ట్రిబ్యూషన్ పెయిప్స్ కొరకు విసిన డయామీటర్లలో ఆర్. సి. సి. పైపులు వేయుట మరియు జాయింట్ చేయుట	15.00	0.45	2650/-	కృష్ణా	9	LS
2.	కృష్ణా జిల్లాలోని వణుకూరుగ్రామమునకు పి. డబ్ల్యు. యస్. స్కీము కొరకు 10'x12' పైజు పంపు షెడ్ నిర్మాణము	10.00	0.30	125/-	కృష్ణా	4	LS
3.	కృష్ణా జిల్లాలోని దొండపాడుకు పి. డబ్ల్యు. యస. స్కీము కొరకు 10 డయా ఇన్ టేక్ వెల్ - కంపక్షన్ వెల్ మరియు పంపు హౌస్ నిర్మాణము	10.00	0.30	325/-	కృష్ణా	4	LS
4.	కృష్ణా జిల్లాలోని కోడుకొల్లు గ్రామమునకు పి. డబ్ల్యు. యస్. స్కీముకొరకు 10' డయా ఇన్ టేక్ వెల్ కం.పంపుహౌస్ నిర్మాణము	10.00	0.30	250/-	కృష్ణా	4	LS
5.	ప్రకాశము జిల్లాలోని ఇంకొల్లు గ్రామమునకు పి. డబ్ల్యు. యస్. స్కీముకొరకు పి ఐ. పైప్ కనెక్షన్స్‌తో సహా 20' స్టేజింగ్‌తో 30,000 గ్యాలన్ల కెపాసిటీ ఆర్.సి.సి OHSR నిర్మాణము	15.00	0.45	1750/-	ప్రకాశం	9	LS
6.	ప్రకాశంజిల్లా మారవరం గ్రామమునకు పి డబ్ల్యు. యస్. స్కీముకొరకు పంపుషెడ్ 10'x12' నిర్మాణము	10.00	0.30	125/-	ప్రకాశం	4	LS
7.	ప్రకాశం జిల్లా మారవరం గ్రామమునకు పి. డబ్ల్యు. యస్. స్కీము కొరకు డిస్ట్రిబ్యూషన్ పెయిప్స్ కొరకు ఆర్. సి. సి. పైపులు వేయుట మరియు జాయింట్ చేయుట	15.00	0.45	1025/-	ప్రకాశం	6	LS
8.	అనంతవరం పి.డబ్ల్యు.యస్. కొరకు డిస్ట్రిబ్యూషన్ పెయిప్స్ కొరకు విసిన డయామీటర్లకు ఎ సి. ప్రెషరీ పైపులు వేయుట మరియు జాయింట్ చేయుట	15.00	0.45	1625/-	ప్రకాశం	6	LS
9.	ప్రకాశం జిల్లా అనంతవరంకు పి. డబ్ల్యు. యస్ స్కీము కొరకు 10'x12' పైజు పంపుషెడ్ నిర్మాణము	10.00	0.30	110/-	ప్రకాశం	3	LS
10.	నెల్లూరు జిల్లాలోని అల్లూరుకు పి. డబ్ల్యు. యస్. స్కీము కొరకు 10' డయాఇన్‌స్పెక్షన్ వెల్ కం పంపు కొపం నిర్మాణం	10.00	0.30	675/-	నెల్లూరు	6	LS
11.	నెల్లూరు జిల్లా అల్లూరుకు పి ఐ. పైప్‌కనెక్షన్స్‌తో సహా పి.డబ్ల్యు.యస్ స్కీముకొరకు 40'.0" స్టేజింగ్‌తో 50,000 గాలన్ల కెపాసిటీ కలిగిన ఆర్. సి. సి. ఓవర్ హెడ్ సర్వీసు రిజర్వాయరును నిర్మించుట	15.00	0.45	2000/-	నెల్లూరు	12	LS
12	నెల్లూరు జిల్లాలోని కరటంపాడుకు పి. డబ్ల్యు. యస్. స్కీము కొరకు పంప్‌షెడ్ 10'x12' నిర్మాణము	10.00	0.30	125/-	నెల్లూరు	3	LS
13	నెల్లూరు జిల్లా ఎదులవాడిపాలెంకు పి. డబ్ల్యు. యస్. స్కీముకు డిస్ట్రిబ్యూషన్ పెయిప్స్ కొరకు విసిన డయామీటర్ల ఆర్.సి.సి. పైపులు వేయుట మరియు జాయింట్ చేయుట	15.00	0.45	1300/-	నెల్లూరు	6	LS
14.	నెల్లూరు జిల్లా ఎదులవాడిపాలెంకు పి. డబ్ల్యు. యస్ స్కీముకొరకు పంపుషెడ్ 10'x12' నిర్మాణము	10.00	0.30	125/-	నెల్లూరు	3	LS
15,	నెల్లూరు జిల్లా మనుబోలుకు పి. డబ్ల్యు. యస్. స్కీము డిస్ట్రిబ్యూషన్ పెయిప్స్ కొరకు విసిన డయామీటర్ల ఆర్. సి. సి పైపులు వేయుట మరియు జాయింట్ చేయుట	15.00	0.45	2350/-	నెల్లూరు	9	LS
16.	నెల్లూరు జిల్లాలోని మనుబోలుకు పి. డబ్ల్యు. యస్. కొరకు అన్ని పి. ఐ. పైప్ కనెక్షనులతో సహా 40'.0" స్టేజింగ్‌లో 20,000 గాలన్ల కెపాసిటీ కలిగిన ఆర్. సి. సి. ఓవరీ హెడ్ సర్వీసు రిజర్వాయరు నిర్మాణము	10.00	0.30	950/-	నెల్లూరు	8	LS
17.	నెల్లూరు జిల్లా కమువపైపాడు గ్రామమునకు పి. డబ్ల్యు. యస్. స్కీము కొరకు 20' డయా (ఇంప్రూవ్‌మెంట్స్) త్రాగే నీటి బావి నిర్మాణము	10.00	0.30	500/-	నెల్లూరు	6	LS
18.	నెల్లూరు జిల్లాలోని అత్మకూరు పి. డబ్ల్యు. యస్. స్కీము కొరకు 20' డయాఓపెన్ వెల్ నిర్మాణము	10.00	0.30	800/-	నెల్లూరు	4	LS
19.	నెల్లూరుజిల్లాలోని అత్మకూరుకు పి. డబ్ల్యు. యస్. స్కీము కొరకు 10'x12' పైజు పంపుషెడ్ నిర్మాణము	10.00	0.30	100/-	నెల్లూరు	3	LS

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్. డబ్ల్యు. యస్.), విజయవాడ

ఐ. ఏ. యస్ పద్ధతిన రాష్ట్రసర్వీసుఏర్పాటు? ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మే 2

ఐ. ఏ. యస్ పద్ధతిలో రాష్ట్ర అఖిలభారత సర్వీస్ ఏర్పాటుపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకొంటుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చేసు వెల్లడించారు.

గత సమావేశంలోనే రాష్ట్ర మంత్రివర్గం అసంపూర్తిగా యీ ప్రతిపాదనను దర్శించినదని, వచ్చే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఎంప్లాయీస్ అసోసియేషన్ (గెజిటెడ్) సర్వీస్ అసోసియేషన్ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ వెంగళరావు పై విషయం తెలిపారు.

హోండ్ లూమ్ టెక్నాలజీలో

డిప్లొమా

(ప్రవేశ నోటీస్)

అఖిల భారత చేనేత బోర్డుచే నేలం (తమిళనాడు)లో నడుపబడుతున్న హోండ్ లూమ్ టెక్నాలజీయొక్క భారతీయ ఇన్‌స్టిట్యూట్‌లో హోండ్‌లూమ్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులోనికి ప్రవేశానికి ఈ క్రింద సంతకం చేసిన వారు దరఖాస్తులు కోరుతున్నారు.

జూలై 1, 1974నుండి ప్రారంభమయ్యే ఈ స్పెషలైజ్‌డ్ కోర్సు 3 సంవత్సరాలు ఉంటుంది.

కనీస విద్యార్హతలు : ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాత్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులుగా ఎస్. ఎస్ సి: హెచ్. ఎస్. సి, మెట్రిక్యులేషన్ లేదా వానితో సమానమైనది.

అభ్యర్థులయ్యే సీట్లు : ఈ కోర్సులోనికి ఆంధ్రప్రదేశ్ నుండి 8 మంది అభ్యర్థులు ఎంపిక చేయబడుతారు.

స్టైపెండ్ : కోర్సు కాలంలో ఇన్‌స్టిట్యూట్‌చే ఎన్నికైన అభ్యర్థులకు నెలకు రు 60/- స్టైపెండ్ ఇవ్వబడుతుంది.

ఇతర విషయాలలో అర్హత కలిగిఉండి, వంశపారంపర్యంగా నేతపనివారుగా వస్తున్న వారికి, వారి పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. నేతపనివారు కానివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చును. మెట్రిక్ పైన వారు ఎన్నుకోబడుదురు. హైదరాబాద్‌లో అభ్యర్థులు వారి వారి స్వంత ఖర్చులపై ఇండస్ట్రీకు హాజరు కావలయును.

దరఖాస్తులను : (1) సెక్రటరీ హైదరాబాద్ హాండ్‌లూమ్ వీవర్స్ సెంట్రల్ కో ఆపరేటివ్ అసోసియేషన్, హైదరాబాద్ (2) బిజినెస్ మేనేజర్, ఆంధ్ర హాండ్ లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ, విజయవాడ నుండి 35 పైసల స్టాంపులు అతికించబడి ఉన్న స్వంత చిరునామా కలిగిన కవరు పంపి పొందవచ్చును.

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ 25.5.1974.

డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్,
బర్కత్‌పుర, హైదరాబాద్-27.
(ఆం. ప్ర)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

బహిరంగ వేలం నోటీసు

ఆర్. సి. బి. 550/71

మనుష్యులకు వినియోగానికి పనికిరాని, కేవలం జంతువులకు ఆహారంగా, ఎరువుగాను ఉపయోగించుటకు వీలైన 10.2 టన్నుల చెడిపోయిన బియ్యం సుమారు 22 900 ఖాళీ జనపనార సంచులు అమ్మకం నెల్లూరు కలెక్టర్ ఆఫీస్‌లో 15.5.74 ఉదయం 11 గంటలకు బహిరంగ వేలంలో జరుగుతుందని ఇందుమూలముగా తెలియజేయబడుతున్నది. నెల్లూరు డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్ కోర్టులో జిల్లా సివిల్ ఆఫీసర్ సమక్షంలో యిది జరుగుతుంది. వేలం పాడదలచినవారు నెల్లూరుజిల్లా సివిల్ ఆఫీసర్ క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై బియ్యం టన్ను రూ 100 చొప్పున ఒక ఖాళీ జనపనార సంచికి రూ 1 చొప్పున డ్రాఫ్టును ఎర్నెస్టు మనీగా డిపాజిట్ చేయవలసి వుంది. మొత్తం 22 900 ఖాళీ జనపనార సంచులు, 10.2 టన్నుల చెడిపోయినబియ్యం అమ్మకం వేలం ఒక్క లాటులోనే జరుగుతుంది. గెలిచిన వేలందారులు అమ్మకం జరిగిన వెంటనే ఎర్నెస్టు మనీ కాక, వేలంలోని 25% మొత్తాన్ని అప్పటికప్పుడే చెల్లించాలి మిగతా మొత్తాన్ని నిబంధనలలో పేర్కొనబడిన సమయంలోగా చెల్లించవలసి ఉంటుంది. ఆ విషయమై నిబంధనలను నెల్లూరు జిల్లా సివిల్ ఆఫీసర్ నుండి ఏ పనిదినమునైనా పొందవచ్చును గాని అంగీకరించబడదు.

సూపరింటెండెంట్ స్వంత పేరుతో గానుండా అధికార హోదాపైన 'సూపరింటెండెంట్ కింగ్‌జార్జి హాస్పిటల్ విశాఖపట్నం' అను చిరునామాతోనే సంప్రదింపులు జరుపాలి.

గడువు తేదీ తరువాత అందిన దరఖాస్తులు తిరస్కరించబడును.

సూపరింటెండెంటువారి కార్యాలయం, కింగ్‌జార్జి హాస్పిటల్, విశాఖపట్నం.

నోటిఫికేషన్

విశాఖపట్నంలోని కింగ్‌జార్జి హాస్పిటల్‌లో డార్క్‌రూం అసిస్టెంట్ కోర్సులో ట్రైనింగ్ పొందుటకోరే అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నాయి. 10.5.74 తేదీసాయంత్రం 5 గంటలవరకు దరఖాస్తులు స్వీకరించ బడతాయి 1.6.74 నుండి ట్రైనింగ్ ప్రారంభింపబడును ఇది 6 నెలలు కొనసాగుతుంది. అభ్యర్థులకు స్టైపండు సౌకర్యం లేదు

యస్. యస్. యల్. సి. మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షలుత్తీర్ణులైన అభ్యర్థులు యీ కోర్సుకు దరఖాస్తు పెట్టుకొనుటకు అర్హులు. అభ్యర్థుల వయస్సు 1.6.74 నాటికి 18 సం॥ లకు తక్కువగాని, 25 సం॥ లు దాటిగాని వుండగూడదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారి జీవోలు (i) XXIII మెడికల్ జి. మినిస్టీరియల్ సర్వీస్" భాగా క్రింద యే (బ్రాంచిలోనైనా గాని, సబ్ ట్రెజరీలో నైనా గాని, 0.50 పైసల చలానా కట్టిన రశీదు, (ii) అవసరమైన స్టాంపులతో స్వంత చిరునామా రాసిన కవరు పంపి వ్రాతపూర్వక అభ్యర్థనతో సూపరింటెండెంట్, కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్నం, నుండి ప్రామాణికమైన దరఖాస్తు ఫారములను పొందవచ్చును. నగదు గాని మనియార్డరు గాని అంగీకరించబడదు.

సూపరింటెండెంట్ స్వంత పేరుతో గానుండా అధికార హోదాపైన 'సూపరింటెండెంట్ కింగ్‌జార్జి హాస్పిటల్ విశాఖపట్నం' అను చిరునామాతోనే సంప్రదింపులు జరుపాలి.

గడువు తేదీ తరువాత అందిన దరఖాస్తులు తిరస్కరించబడును.

శాంతి శక్తుల విజయమే త్రైపాక్షిక ఒప్పందం భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ, మే 2

ఇటీవల ఢిల్లీలో జరిగిన, ఇండియా, బాంగ్లా, పాకిస్థాన్ మధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందం ప్రజలందరికీ, శాంతిశక్తుల విజయమని పాకిస్థాని భుట్టో పేర్కొన్నారు.

కరాచీనుండి పాక్ యుద్ధఖైదీలు తరలింపు ముగింపు సందర్భంగా రేడియో పాకిస్థాన్ ద్వారా యిచ్చిన సందేశంలో భుట్టో, "ఎవరికైనా ఒక్క దేశపు విజయం కాదనీ, శాంతిశక్తుల విజయమని" అన్నారు.

టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ నిరాహారదీక్ష

కొత్తగూడెం, మే 1

ఆలిండియా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ లోకల్ బ్రాంచ్ అండ్ కొత్తగూడెం బ్రాంచ్ ఆధ్వర్యాన నేడు ఇక్కడ నిరాహారదీక్షలు జరిగాయి.

వాల్‌మెర్లలు 3 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టాలని బదిలీలకు చేతలాలను పెంపు చేయాలని తదితర డిమాండ్ల కోసం నిరాహారదీక్షలను నేడు ప్రారంభించారు.

రేడియో

ఆదివారం మే 5
శక 1896 వైశాఖ 15

హైదరాబాద్ - ఎ

405.4 మీ. 740 కిలో సై.

6.10 భక్తిరంజని : సంప్రదాయ కీర్తనలు, పుట్టపర్తి నారాయణాచార్యుల కీర్తనలు: 8.31 వి. సరస్వతి: వీణ: 9.30 మీరు కోరిన పాటలు: 1.10 చిత్రసీమ: ఇంటి దొంగలు, అన్నా తమ్ముడు, అభిమాన వంతులు గుండమ్మ కథ, అంతా మన మంచికే, కంసిన మనుషులు: 3.00 డాక్టర్ దాబు సంక్షిప్త శబ్ద చిత్రం 7.50 చిత్రసీమ: దేవుడు చేసిన మనుషులు, భలే తమ్ముడు, శ్రీవారు మావారు: 8.30 రేపటియాక - ప్రసంగం : డా టి. దయానందరావు: 9.30 ఆనవర గేయాలు, 9.45 వి. సరస్వతి: వీణ: 10.15 చిత్రసీమ : మేనకోడలు, పాండవ వనవాసం, వాడే - వీడు, సంపూర్ణ రామాయణం: 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలోహెర్జ్)

6.05 భక్తిరంజని : దేశభక్తి గేయం, అధ్యాత్మ రామాయణ కీర్తనలు, సమ్మతి గీతాలు 8.15 అమృతవాణి : సంస్కృత కార్యక్రమము, సంక్షిప్త వేద పఠనము ప్రసంగం : రాంపల్లి శ్రీనివాసమూర్తి: 11.40 కర్నాటక 1.20 చిత్రగీతి: పసిహృదయాలు, మంచివాడు, ఇదా లోకం: 2.10 ప్రసంగం సీతారాం : దేవుడు: 3.05 సంక్షిప్త శబ్ద చిత్రం (హైదరాబాద్‌నుండి రిలే): 6.20 బుర్రకథ: 7.45 యువవాణి : సంగీత కవంబ కార్యక్రమము, సమర్పణ : నరసాపురం ఆంధ్ర కళాక్షేత్రం మెంబర్లు: 8.30 పురవినోదిని సమస్యాపూరణం: 9.30 ఆనవర గేయాలు: 9.45 ఆనాటి కథలు - కథాకాలక్షేపం, కుప్ప వీరభద్రశాస్త్రి: 10.45 ప్రసార సమాప్తి.

సాహిత్య అకాడమీ బహుమతులు

హైదరాబాద్, మే 2

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి 1973-74 సంవత్సరానికి తెలుగులో మంచి పుస్తకాలకు 4 బహుమతులు ప్రకటించింది. అందులో పిల్లల సాహిత్యానికి సంబంధించిన పుస్తకానికి కూడ బహుమతులుంటాయి.

ఈ సమయం యీ రోజు యిక్కడి సాహిత్య అకాడమి వారు ప్రకటించారు

20 ఏళ్ళకాలంలో అధునాతన కవితా ధోరణులు వ్యక్తీకరణ భాష - అధునాతన అనే వాటిపై వ్రాతప్రతులను వారు ఆహ్వానించారు. ఎన్నికయిన ఒక్కొక్క దానికి రు. 2,500 నగదుబహుమతిప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ చరిత్రకు సంబంధించిన నవల కొరకానికి, రచయితలచే పిల్లలపై రాయబడిన మూడు నాటకాల సంకలనానికి ఒక్కొక్కదానికి రు. 1001 నగదు ప్రకటించారు.

విజయ స్పిన్నింగ్ మిల్లు కార్మికుల రిలే నిరాహార దీక్ష

గుంటూరు, మే 2

విజయ స్పిన్నింగ్‌మిల్స్ కార్మికులమేనేజిమెంటు ఇచ్చిన్న కమిటీ అమలందిస్తున్న వైఖరికి విసనగా నిన్న నాయం తంనుండి రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

శ్రీ కోటపాటి పిల్లిపాటుకరావు నాయకత్వాన మొదటిబ్యాచు నిరాహారదీక్షలో పాల్గొన్నది ఈ సందర్భంగా మిల్లు కార్మికుల సమస్యలపై యూనియన్ అధ్యక్షులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీ తాతినేని కొండయ్య మాట్లాడుతూ మేనేజ్‌మెంటు ప్రాముఖ్యతను వివరించారు ఫ్లాటుకమ్యూనిస్టుసమితికార్యదర్శి శ్రీ పాలం లక్ష్మణస్వామి ఈదుపుగల్లు సర్పంచ్ శ్రీ సుందర సత్యనారాయణ ప్రసంగించారు.

జగ్గయ్యపేటలో 2 వేలమంది పదర్శన

జగ్గయ్యపేట, మే 2

జగ్గయ్యపేటలో మే 1 న 2 వేల మందితో ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో 30 రకాలు పాల్గొన్నాయి.

ఉదయం అన్ని వార్డులలో కమ్యూనిస్టు నాయకులు ఎర్రజెండాలు ఆవిష్కరించారు.

రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో రెడ్ జెండాను ఆవిష్కరించారు.

సాయంత్రం నెందుకు శ్రీ చిలకా వెంకటేశ్వర్లు (యర్రయ్య) అధ్యక్షతన జరిగిన బహిరంగసభకు 3 వేల మంది హాజరయ్యారు. సభలో శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు.

సమాంతరం కృష్ణా జిల్లా అభ్యుదయ రచయితల సంఘ నాటక విభాగం వారు ప్రదర్శించిన "ఎర్రపట్టి" నాటకం ప్రజలను ఉత్తేజపరచింది.

3 పార్టు సెన్సార్ అయిన
ప్రప్రథమ చిత్రం!

★ మొదటిసారి సెన్సార్ వారు చూసి సర్టిఫికెట్ నిరాకరించారు!

★ రెండవసారి మంత్రులు, పార్లమెంటు సభ్యులు చూసి ఆమోదించారు!

★ మూడవసారి డాక్టర్లు చూసి ఎకగ్రీవంగా ఆమోదించారు!

★ ఇప్పుడు యీ చిత్రానికి A సర్టిఫికెట్ యిచ్చారు!
ఆ చిత్రం పేరే...

గుప్త జ్ఞాన

(ప్రప్రథమ రతిరహస్యవిజ్ఞానచిత్రం)

మే 10 విడుదల!

-పూర్ణ ఫిల్మింగ్ టీమ్

గుడ్డుగుడుకొండి. మంచి కత్తులు తర పట్టుడి.

రిసమంటిటివ్‌లు, ఆనంద్ ఏజెన్సీస్,
పి. 1/28 సత్యనారాయణపురం, గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రాఘవాచారి ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004, R. No. 1138/57.